పజ్జన్నకు భారీ మెజార్టీ ఖాయం

ఆసిఫ్‌నగర్ గాంధీ బొమ్మ సమీపంలో ప్రచారం చేస్తున్న మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు



పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ,

మెహిదీపట్నం, మే 8: ఎల్లప్పుడు ప్రజల కోసం పనిచేసే సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావును ప్రజలు గెలిపించాలని మాజీ హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీ ప్రజలను కోరారు. బుధవారం రాత్రి విజయ్‌నగర్‌కాలనీ డివిజన్ ఆసిఫ్‌నగర్ గాంధీ బొమ్మ సమీపంలో మాజీ హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమాగౌడ్‌లతో కలిసి పద్మారావు తరపున ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నాయకులు అశ్విన్, అభిషేక్ రాజ్, సంజయ్, యూసుఫ్, అబ్దుల్ కలీం, ప్రదీప్‌కుమార్ అగర్వాల్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి, మే 8: ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బుధవారం గాంధీనగర్ డివిజన్‌లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ప్రజల మధ్యలో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు.

డివిజన్ అధ్యక్షుడు రాకేశ్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, ముఠా నరేశ్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, ముఠా శివసింహ, ఈ.సాయి, రవిశంకర్ గుప్తా, జీవై గిరి, సుధాకర్, మిద్దె సురేశ్, ఎం.పద్మ, వనజ, సుధ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ (పజ్జన్న)ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నగర యువజన విభాగం నాయకుడు రవీంద్ర కోక అన్నారు. బుధవారం భోలక్‌పూర్‌లోని గుల్షన్‌నగర్‌లో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రవీంద్ర కోక.. మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు తమ ఓటును వేయాలని ఓటర్లను కోరారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేసి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

- కవాడిగూడ

చిక్కడపల్లి, మే 8: సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం కొనసాగుతుంది. బుధవారం గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు పోతుల శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, జీవై గిరి, బన్ని, నర్సయ్య, సుధాకర్, గుండు కృష్ణ, బాలు వెంకటేశ్‌యాదవ్, ఆనంద్ పాల్గొన్నారు.

ప్రచారానికి విశేష స్పందన..

బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు నుంచి విశేష స్పందన వస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి ముషీరాబాద్ అభివృద్ధికి చర్యలు తీసుకోలేదన్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తోనే అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాకేశ్‌కుమార్, మాధవ్, శ్రీనివాస్, ఉమాదేవి, రాము, సిద్ధు పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలను ఇంటింటికీ వివరించాలి

కాచిగూడ, మే 8: బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి ఆరోపించారు. సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని బుధవారం చెప్పల్‌బజార్‌లో కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సదానంద్‌తో కలిసి బాబ్జి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించాలని కోరారు. కార్యక్రమంలో పేరిశేషు, మహేశ్‌కుమార్, బబ్లూసింగ్, అంటోని పాల్గొన్నారు.

ఎంఐఎం, కాంగ్రెస్, బీజేపీ ఒరగబెట్టిందేమీ లేదు

సుల్తాన్‌బజార్, మే 8: హైదరాబాద్ అభివృద్ధి ఆమడదూరంలో ఉందని బహుజన్ సమాజ్ పార్టీ హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి కేఎస్ కృష్ణ అన్నారు. బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. లాల్‌దర్వాజలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. మతతత్వ పార్టీలైన బీజేపీ, ఎంఐఎంతో పాటు సెక్యులర్ పార్టీగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ కూడా అభివృద్ధికి చేయలేదని అన్నారు. నాయకులు పీవై గిరి, రమేశ్, మానిక్‌రావు, నాగరాజ్, రమాదేవి, మూసారాంబాగ్ చిత్రం సురేందర్, న్యాయవాది సదానంద్, ప్రేమ్‌యాదవ్, గంగపుత్ర గోపి, సహదేవ్ పాల్గొన్నారు.

గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

సుల్తాన్‌బజార్, మే 8: కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని జియాగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరి చారి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తరపున జియాగూడ పరిధి లక్ష్మీ నరసింహాస్వామి నగర్, వెంకటేశ్వరనగర్‌లలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాద శ్రీనివాస్ గుప్త, దేవేందర్, అనిత, సంగీత, అరుణ, నర్సింగ్‌రావు, హేమంత్, జగదీశ్‌యాదవ్, కృష్ణదాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ అబ్జర్వర్‌గా సీనియర్ నాయకుడు కోడూరి శ్రీధర్‌సాగర్‌ను మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ప్రభాకర్ నియమించారు. కోడూరిని ఆనంద్‌కుమార్‌గౌడ్ అభినందించారు. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

- మెహిదీపట్నం

బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. రాంనగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులపాటి మోజస్ ఆధ్వర్యంలో నాయకులు ముక్తార్ హుస్సేన్, హుస్సేన్, వాయిద్ అలీ, అమన్ హుస్సేన్ ఓటర్లను కలిశారు. అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు నేత శ్రీనివాస్, రవియాదవ్, ఎ.శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. విద్యానగర్‌లో అనురాధ, జెల్ల మాధవి, మంగ ఇంటింటికీ ప్రచారం చేశారు.

- ముషీరాబాద్

బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి.పద్మారావుకు మద్దతుగా బాగ్ అంబర్‌పేటలో ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇరానీ హోటల్ నుంచి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎంగా కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ పద్మారావును గెలిపించాలని కోరారు.

- అంబర్‌పేట

సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ కవాడిగూడ యువజన విభాగం సీనియర్ నాయకుడు డి.వాసు ఆధ్వర్యంలో లాల్‌బహదూర్ శాస్త్రినగర్‌లో కరపత్రాలు డి.వాసు మాట్లాడుతూ పద్మారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్.మనోజ్, వి.రాజ్‌శేఖర్, మంజుల పాల్గొన్నారు.

- కవాడిగూడ

సాధనశ్రీ పురస్కారం ప్రదానం

అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతి సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్‌కుమార్‌కు జాతీయ సాధన శ్రీ పురస్కారం దక్కింది. బుధవారం కన్నడ సాహిత్య మందిరంలో కన్నడ – తెలుగు ద్విభాషా సాహిత్య గోష్ఠిలో ముఖ్యఅతిథులుగా శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కన్నడ కవి పీవీ ప్రదీప్‌కుమార్, బహుభాషా కవయిత్రి ప్రభాశాస్త్రి జోష్యల విజయ్‌కుమార్‌కు పురస్కారం అందజేశారు.

- చిక్కడపల్లి

రంగస్థల నటుడికి కళా సుబ్బారావు స్మారక పురస్కారం

ముషీరాబాద్, మే 8 : చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా బుధవారం గానసభ వ్యవస్థాపకుడు కళా సుబ్బారావు జయంతి జరిగింది. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. రంగస్థల నటుడు తుర్లపాటి శ్రీరామచంద్రరావుకు కళా సుబ్బారావు స్మారక నాటక పురస్కారం ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కళా సుబ్బారావు ఎందరో కళాకారులకు గానసభ వేదికను ఇచ్చి సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహించిన మహనీయుడని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుదిబండి వెంకట రెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, పీఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు.

నాంపల్లి నియోజకవర్గంలో బుధవారం సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెహిదీపట్నం, గుడిమల్కాపూర్, ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి డివిజన్లలో జీప్ యాత్రను నిర్వహించారు. ప్రచారంలో నాయకులు గౌతం రావు, రమేశ్, పవన్ కుమార్, భుజేందర్, దేవర వంశీ, ముఖేశ్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

బోయిగూడ కమాన్‌లో ..

బోయిగూడ కమాన్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, చిత్రంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, టీపీసీసీ సీనియర్ నాయకుడు మహ్మద్ ఫెరోజ్‌ఖాన్. - అబిడ్స్

కార్వాన్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఠాకూర్ జీవన్‌సింగ్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ.. ప్రజాసేవకు నాయకులు ముందుండాలన్నారు.

– మెహిదీపట్నం

ఓటు హక్కును వినియోగించుకోవాలి

అబిడ్స్, మే 8: 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ కోరారు. చక్కటి భవిష్యత్‌కోసం బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమర్థవంతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే దేశం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.

లంగర్‌హౌస్‌లో .. ప్రచారం

ఎంఐఎం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తుంది. పార్టీ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ తరపున కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ లంగర్‌హౌస్ డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్, కాళిదాస్‌పుర, రాందాస్‌పుర, హరిదాస్‌పురల్లో కార్పొరేటర్లు ఎండీ నసీరుద్దీన్, స్వామియాదవ్, నాయకులు వజీ ఉజ్జమాసిద్ధిఖీ, మహ్మద్ హరూన్ ఫర్హాన్‌లతో కలిసి ప్రచారం చేశారు.

- మెహిదీపట్నం

అంబలి పంపిణీ

మహాత్మా జ్యోతిబా పూలే కమిటీ ఆధ్వర్యంలో 9 ఏండ్లుగా నాంపల్లి కోర్టులో అంబలి పంపిణీ కొసాగుతున్నది. జూన్ 2 వరకు నిర్వహించనున్నారు. ఎండలకు న్యాయవాదులు, సిబ్బంది, కక్షిదారులకు అంబలి పంపిణీ ద్వారా ఉపశమనం కలుగుతున్నది. కార్యక్రమం అద్భుతంగా ఉందని సీనియర్ న్యాయవాదులు, జడ్జిలు అభినందించారు. కార్యక్రమాన్ని పూలే కమిటీ చైర్మన్ కరికె మల్లేశ్, కార్యదర్శి చింతల కృష్ణ, సంయుక్త కార్యదర్శి డి.అనంతరఘు, సభ్యులు విశేషంగా శ్రమిస్తున్నారు.

- నాంపల్లి కోర్టులు, నమస్తే తెలంగాణ

పోరాటయోధుల స్మారకాన్ని ఏర్పాటు చేయాలి

తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారసులను సన్మానిస్తున్న వెదిరె అరవిందర్‌రెడ్డి

రవీంద్రభారతి, మే 8: తెలంగాణ భూదాన, సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు వారి స్మారకాన్ని విగ్రహాలను ఏర్పాటు చేయాలని శ్రీభూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ సంస్థ ట్రస్ట్ చైర్మన్ వెదిర అరవిందర్‌రెడ్డి అన్నారు. శ్రీభూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్, అలిండియా సర్వసేనా సంఘ్ ఆధ్వర్యంలో తెలంగాణ యోధుల సంస్మరణ సభ వారి వారసుల సన్మాన సభ బుధవారం బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఆలిండియా సర్వసేనా సంఘ్ జాతీయ ట్రస్ట్ తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షుడు తొలుపునూరి కృష్ణగౌడ్ అధ్యక్షత జరిగిన సమావేశంలో అరవిందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మఖ్దుం మొహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రాంచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్‌రెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి కొడుకు ప్రభాకర్‌రెడ్డి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. భూదాన్ రాంచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి, భీరెండ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, మఖ్దుం మొహియుద్దీన్, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాట యోధులవారసులతో ఫోరంను ఏర్పాటు చేసి తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తామన్నారు. వారి చరిత్రను పొందపరుస్తూ సమగ్ర పాఠ్య పుస్తకాలను ప్రచరించనున్నట్లు ఆయన వెల్లడించారు. దత్రపు చందులాల్‌పటేల్, అనిగంటి దిలీప్ నేత, తొలుపునూరి నరేశ్, చిట్యాల శ్వేత పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మట్లే

కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మే 8 :కాంగ్రెస్ ప్రజాదరణ కోల్పోయిందని, బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. బుధవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని తాళ్ల బస్తీ, ఎస్‌బీఐ కాలనీ బస్తీలలో డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ఇంటింటా తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జిలు రాజా దీన్‌దయాల్ రెడ్డి, సయ్యద్ అస్లాం, బింగి నవీన్, శ్రీశైలం యాదవ్, మైనారిటీ నాయకులు షరీప్, రహీం, ఎ. శంకర్ గౌడ్, ఉమాకాంత్ ముదిరాజ్, మక్బూల్, జబ్బార్, కళ్యాణ్, చాంద్ పాషా, ప్రవీణ్, వంగల నర్సింగ్ రావు, హాజీపాషా, విక్రం, దస్తగిరి, గోవింద్ రాజ్, ఆరీపోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఇద్దరు మృతి

కాచిగూడ, మే 8 : రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘ టన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ చి మ్నానాయక్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (45) బుధవారం బుద్వేల్ – ఉందానగర్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. నీలి ప్యాంట్, కాకి రంగు చొక్క ధరించి, ఎత్తు 5.6 ఉన్నట్లు తెలిపారు.

మరో ఘటనలో..

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (55) బుధవారం ఉందానగర్ – జూకల్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. నలుపు చొక్క, గ్రే రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు తెలిపారు. మృతుల వివరాల కోసం 87125 68495లో సంప్రదించాలని కోరారు.

75 ఏండ్ల చరిత్ర కలిగిన టీఎన్జీవో సంఘానికి ఉద్యోగుల్లో ఆదరణ ఉందని టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షుడు సల్వది శ్రీరాం అన్నారు. బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన మారం జగదీశ్వర్‌ను ఆయన నగర శాఖ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగర శాఖ కార్యదర్శి కందుకూరి విఠల్ బాబు, కోశాధికారి బి.కృష్ణ, బాలరాజు, చక్రధర్, వినోద్, మధు, గంగులు, ఎం.శ్రీనివాస్, విశాల్, శ్రీనివాస్, రాజు, పద్మ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

ఆకట్టుకున్న శ్రీకృష్ణరాయబారం

ముషీరాబాద్, మే 8: ది ఇండియన్ నేషనల్ థియేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన శ్రీ కృష్ణరాయబారం పద్యనాటక ప్రదర్శన ఆకట్టుకున్నది. కృష్ణుడిగా నాగేందర్, అర్జునుడిగా జంగయ్యగౌడ్, ధుర్యోదనుడిగా బాలనాగేశ్వరరావు రక్తికట్టించారు. కార్యక్రమంలో సాహితీవేత్త ఎంకే రాము పాల్గొని కళాకారులను సన్మానించారు. గౌరీశంకర్, అంజిబాబు, శిఖరం కృష్ణ, కురుగంటి రాధికా అనందరెడ్డి, సుబ్రమణ్యం, దామోదర నాగేందర్ పాల్గొన్నారు.

యువతుల అదృశ్యం

కల్యాణి (ఫైల్)

వర్షిత వైష్ణవిసింగ్ (ఫైల్)

అబిడ్స్, మే 8 : వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు యువతులు అదృశ్యమైన ఘటన మంగళ్‌హాట్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ మహేశ్‌గౌడ్ కథనం ప్రకారం.. గుఫానగర్‌కు చెందిన వి.కల్యాణి ఈనెల 2న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతికినా లాభం లేక పోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తెలుగు, హిందీ తెలిసిన ఆమె ఇంటి నుంచి వెళ్లే సమయంలో రెడ్ టాప్, వైట్ ప్యాంట్ ఉందని ఆచూకీ తెలిసిన వారు మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో గాని, 81435 16813 లో సంప్రదించాలని కోరారు. అదే విధంగా శివలాల్‌నగర్‌కు చెందిన వర్షిత వైష్ణవిసింగ్ ఈనెల 2న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

BEFORE THE ADMINISTRATOR GENERAL - STATE SUCCESSION COURT (FOR TELANGANA) AT HIGH COURT, HYDERABAD (DISTRICT JUDGE CADRE)

C. A. NO.9 of 2024.

Between:-

1. M Srinivas, S/o. late Sri M Venkatesham-Age:57 years, Occ: Business,R/o. 3-6-430, Street No.4,Himayathnagar, Hyderabad-500029, Telangana State.
2. Smt. Vanisree Perka,D/o.late Sri M Venkatesham W/o.,P Vishweshwer Rao, Age:52 years, Occ: House Hold, R/o. H.No. 8-3-833/105,3rd floor, Srinagar Colony Main Road, Near ICICI Bank, Hyderabad-500073, Telangana State.
3. M Raju, S/o. late Sri M Venkatesham Age: 50 years, Occ: Business R/o. 3-6-430, Street No.4,Himayathnagar Hyderabad-500029, Telangana State. ...PETITIONERS

AND

1.State Bank of India,Himayathnagar Branch, D.3-5 3906,Himayathnagar,Hyderabad -29, Telangana

2. All Concerned ...RESPONDENTS

NOTICE

The above named Petitioner/Petitioners have filed the above C.A. for grant of Succession Certificate/Letter of Administration U/s. 29, of the Administrator General Act, 1963 for an amount of Rs. 9,48,074=31 Ps. standing in the name of M Venkatesham, S/o. M Kishtaiah and Smt M Pramila W/o. Late M Venkatesham, vide Savings Account No.52011953273, with State Bank Of India, Himayathnagar Branch, to be affected by 1st and 2nd Respondents. The said C.A. stands posted on 14-6-2024 11.00AM. If anybody have got any objections for grant of the above relief in favour of the said Petitioner/Petitioners they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per Rules.

By Order of the Administrator General Court

M/s.Veerendra Bhushan

Advocate for the Petitioners

Haripuri Colony, Hyderabad-102